
# మహేశ్వర్ రెడ్డికి బుద్ధి చెప్పండి..

- అభివృద్ధి ప్రదాతకే పట్టం కట్టండి
- ఓయూ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు ఎల్‌చెల్ దత్తాత్రేయ

నిర్మల్ అర్బన్, నవంబర్ 20 : తెలంగాణ ఉద్యమాన్ని కాలదన్ని ఉద్యమ కారులపై మానుకోట ఘటనలో రాళ్లు విసిరించిన వ్యక్తి మహేశ్వర్ రెడ్డే అని నిర్మల్ ప్రజలు గ్రహించాలని ఓయూ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఎల్‌చెల్ దత్రాత్రేయ పేర్కొన్నారు. సోమవారం నిర్మల్‌లోని మయూరి హోటల్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఒకరేమో అభివృద్ధిని కాంక్షించి రాజకీ యాల్లో ఉంటూ నిర్మల్ జిల్లాలను అభి వృద్ధి పరు స్తుంటే.. బీజేపీ నేత మహేశ్వర్ రెడ్డి స్వార్థ రాజకీ యాల కోసం కులం, మతాన్ని అడ్డుపెట్టుకుని ముం దుకెళ్తున్నారని పేర్కొన్నారు. నిర్మల్ ప్రజలు చాలా చైతన్య వంతులు అని, మహేశ్వర్ రెడ్డికి ఓటుతోనే తగిన బుద్ధి చెప్పాలని కోరారు. నిర్మల్ జిల్లాను తీసుకొచ్చి మెడికల్ కళాశాలతో ఏటా వంద మంది వైద్యులను తయారు చేయిస్తుంటే తన రాజకీయ భవిష్యత్ కోసం ఉన్న ఇంజినీరింగ్ కళా శాలను హైదరాబాద్‌కు తీసుకెళ్లిన ఘనత ఏలేటి మహేశ్వర్ రెడ్డిదని మండిపడ్డారు. గతంలోనే ఈయనకు నిర్మల్ ప్రజలు నియోజక వర్గాన్ని అభివృద్ధి చేయాలని అధికారం అప్పజెప్పితే తన కాలేజీలను కాపాడుకు నేందుకు హైదరాబాద్ లోనే తిష్ట వేసి ఆదివారం, అమవాస్య రోజుల్లో నిర్మల్‌లో ఉండే వాడని గుర్తు చేశారు. ఇలాంటి నాయకులు కాదు మనకు కావాల్సింది. నిత్యం ప్రజల్లో ఉంటూ అభివృద్ధే ధ్యేయంగా ముందు కెళ్తున్న ఐకె రెడ్డి లాంటి నాయకులు కావాలని పేర్కొన్నారు. పూటకోపార్టీ మార్చే మహేశ్వర్‌రెడ్డిని ఇంటికే పరిమితం చేసి అభివృద్ధి ప్రదాత ఐకే రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. విలేకరుల సమావేశంలో ప్రధాన కార్యదర్శి జాదవ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లెల స్వామి, సందీప్, ప్రశాంత్, సంతోష్, జక్కుల శివ, బీఆర్‌ఎస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిది అమరవేణి నర్సాగౌడ్, అనుముల భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఓయూ జేఏసీ అధ్యక్షుడు ఎల్‌చెల్ దత్తాత్రేయ



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్

# ఓటరు స్లిప్పులను అందించాలి

- నిర్మల్ కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్

నిర్మల్ టౌన్, నవంబర్ 20 : నిర్మల్ జిల్లాలో ఈనెల 30న జరుగనున్న ఎన్నికలకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశామని, ప్రతి పోలింగ్ బూత్‌లో ఓటరు స్లిప్పుల పంపిణీ చేయాలని జిల్లా కలెక్టర్ అశిష్ సంగ్వాన్ అధికారులకు ఆదేశించారు. నిర్మల్‌లోని మంజులాపూర్‌లోని ఓటరు స్లిప్పుల పంపిణీ కార్యక్రమాన్ని అకస్మికంగా పరిశీలించారు. ఇప్పటివరకు జరిగిన ఓటరు స్లిప్పుల పంపిణీని అడిగి తెలుసుకున్నారు. అంతకు ముందు కొండాపూర్ సెయింట్ థామస్ చెక్‌పోస్టును తనిఖీ చేసిన ఆయన వచ్చిపోయే వాహనాలను పరిశీలించారు. ఎన్నికల సిబ్బంది అప్రమత్తతంగా ఉండాలని, విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించ వద్దని సూచించారు. కార్యక్రమంలో ఆర్డీవో రత్న కల్యాణి, మున్సిపల్ కమిషనర్ రాజు, మెప్మా పీడీ సుభాష్, తదితరులు పాల్గొన్నారు.

**మైక్రో అబ్జర్వర్ల ప్రక్రియ పూర్తి చేశాం..**

శాసనసభ ఎన్నికల నేపథ్యంలో నిర్మల్ జిల్లాలో ఎన్నికల్లో విధుల్లో భాగంగా మైక్రో అబ్జర్వర్ల ప్రక్రియను పూర్తి చేశామని జనరల్ అబ్జర్వర్ రవిరంజాన్ కుమార్ విక్రమ్, జిల్లా ఎన్నికల అధికారి ఆశీష్ సంగ్వాన్ తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మైక్రో పరిశీలకుల ర్యాండమైజేషన్ ప్రక్రియను పూర్తిచేసి స్కీన్ ద్వారా వివరాలను అడిగి తెలుసుకున్నారు. నిర్మల్ జిల్లాలో 47, ముథోల్‌లో 50, ఖానాపూర్‌లో 58 నియోజకవర్గాల్లో మైక్రో అబ్జర్వర్లను నియమించామని తెలిపారు. వీరికి త్వరలో శిక్షణ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈవో రవీందర్‌రెడ్డి, ఈడీఎం నదీం, అదనపు కలెక్టర్ కిశోర్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్‌ఎస్‌కు పట్టం కట్టాలి

- అన్నా బావుసాటే మనుమడు సచిన్ బావుసాటే

నార్నూర్, నవంబర్ 20 : తెలంగాణలో మాతంగ్ సమాజం బీఆర్‌ఎస్ పార్టీకి పట్టం కట్టాలని సాహిత్య సామ్రాట్ డాక్టర్ అన్నా బావుసాటే మనుమడు, మహారాష్ట్ర బీఆర్‌ఎస్ నాయకుడు సచిన్ బావు సాటే పేర్కొన్నారు. సోమవారం మండ లంలోని మలేపూర్‌లో నిర్వహించిన లాహుజీ సాల్వే జయంతి వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మహనీయుల చిత్ర పటాల వద్ద నివాళులర్పించారు. మాతంగ్ సమాజ్ ఆధ్వ ర్యంలో ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ లో అద్భుత మైన పథకాలు ఉన్నాయని, ఈ పథకా లు మహారాష్ట్రలో లేవన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన 70 ఏళ్లలో కాంగ్రెస్,బీజేపీ చేసిందేమీ లేదన్నారు. పదేళ్లల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ పాలన అద్భుతంగా ఉందన్నారు. ఏజెన్సీలో గిరిజనేతరులు ఎదుర్కొంటున్న సమస్యను సీఎం కేసీఆర్ దృష్టి తీసుకెళ్లి తప్పకుండా పరిష్క రించేందుకు కృషి చేస్తామన్నారు. మనల్ని ఆదరించే బీఆర్‌ఎస్ ప్రభుత్వానికి పట్టం కట్టాలని కోరారు. ఆసిఫా బాద్ నియోజక వర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కోవలక్ష్మిని భారీ మెజార్టీతో గెలిపిస్తే ఏజెన్సీ గిరిజనేతరుల సమస్యలు సీఎంతో చర్చించే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పవార్ ఇందల్, అన్నాబావు సాటే సంఘం జిల్లా అధ్యక్షుడు కాంబ్లే ఉదయ్, మాజీ జడ్పీటీసీ రూపావతి జ్ఞానోబా పుష్కర్, నాయకులు సయ్యద్ ఖాశీం, షేక్ దాదేఅలీ, మహదావ్‌కేంద్రే, సూల్తాన్ ఖాన్, అల్ఫ్‌ఖాన్, గ్రామపెద్దలు, మహిళలు, తదితరులు పాల్గొఉన్నారు.



మలేపూర్ మాట్లాడుతున్న అన్నా బావుసాటే మనుమడు సచిన్‌బావుసాటే

# ఎన్నికల సామగ్రి సిద్ధం

నిర్మల్ టౌన్, నవంబర్ 20 : జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయంలో ఈ నెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ బూత్‌లో అవసరమైన ఎన్నికల సామగ్రి కిట్లను సోమవారం రెవెన్యూ అధికారులు సిద్ధం చేస్తున్నారు. నిర్మల్ నియోజకవర్గంలోని 302 పోలింగ్ బూత్‌ల్లో పోలింగ్‌కు అవసరమయ్యే సామగ్రిని జతచేస్తున్నారు. బ్యాగుల ద్వారా వాటిని పోలింగ్ కేంద్రాల నంబర్లను కేటా యించి అందజేసేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.



ఎన్నికల సామగ్రిని సిద్ధం చేస్తున్న అధికారులు

# గిరిజన విద్యార్థులు ఉట్నూర్‌కు పేరుతేవాలి

ఉట్నూర్, నవంబర్ 20 : గిరిజన విద్యార్థులు జాతీయ స్థాయిలో రాణించి ఉట్నూర్ ఐటీడీఏకు పేరు తేవాలని గిరిజన సంక్షేమశాఖ ఉప సంచాలకులు దిలీప్ కుమార్ అన్నారు. సోమవారం స్తానిక కుమ్రంభీం ప్రాంగణంలో రాష్ట్రస్థాయి ఖోఖో పోటీల్లో విజయం సాధించిన క్రీడాకారులు, జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గిరిజన ఆదర్శ క్రీడా పాఠశాలల ఏర్పాటుతో మంచి ఫలితాలు వస్తున్నాయన్నారు. ఇటీవల విద్యార్థులు క్రీడలలో రాణించేడమే ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో క్రీడాపాఠశాలలకు మరిన్ని సౌకర్యాలు పెంచుతున్నామన్నారు. నాసిక్‌లో జరిగే జాతీయస్థాయి పోటీల్లో పాల్గొనే విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడాధికారి పార్థసారథి, హెచ్‌ఎం ఉత్తం, పీడీలు హేమంత్, శ్రీనివాస్, రవీందర్, మనోజ్, కోచ్‌లు శివకృష్ణ, సునంద్, శేఖర్ పాల్గొన్నారు.

# సినీ యాక్టర్ల ఎన్నికల ప్రచారం



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న సినీ యాక్టర్లు

ఇంద్రవెల్లి, నవంబర్ 20 : మండల కేంద్రంలోని వారసంతలో ఖానాపూర్ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్యా జాన్సన్‌నాయక్ తరపున తెలుగు సినీ యాక్టర్లు సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తెలుగు సినిమా హీరో గోపిచంద్, యజ్ఞం సినిమాలో విలన్‌గా నటించిన విజయరంగరాజ్, ప్రొడ్యూసర్ బాలరాజుగౌడ్, తమిళ్, కన్నడ, భోజ్‌పురి, తెలుగు సినిమాల్లో నటించిన రియల్ స్టార్ అజాద్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మండలకేంద్రంలో ప్రజలతో సరదాగా మాట్లాడారు కారుగుర్తుకే ఓటు వేసి బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్యా జాన్సన్ నాయక్‌ను గెల్పించాలని కోరారు. తెలుగు సిని యాక్టర్లను చూసిన ఇంద్రవెల్లి ప్రజలు వారితో సెల్ఫీలు తీసుకుంటూ సందడి చేశారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★ రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్ల సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.
NT-314452

CHANGE OF NAME

★ I, ANITHA KUMARI, R/o: 4-2-164/B/1, Rani Sathiji Colony, Adilabad, Telangana-504 001. Changed My Name as "ANITA KUMARI JAISWAL".
NT-320290

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677